నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | ఫిబ్రవరి 14, 2024 | www.navatelangana.com

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



మహబూబ్ నగర్ : హైదరాబాదులో ఇటీవలే జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని లిటిల్ ఏంజల్స్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ హెచ్. ఉజ్వల తెలిపారు. ఈ పోటీల్లో ఎస్. చంద్రకళ మొదటి స్థానంలో బంగారు పతకం, ఎం. శిరీష, గౌరీ రెండో స్థానంలో రజత పతకం, రవీన, అమ్ములు, శాంతి, శిరీష మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. మంగళవారం పతకాలు సాధించిన విద్యార్థులను కరెస్పాండెంట్ తదితరులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాఘవేందర్, కరాటే మాస్టర్ ఎస్ కే.మోసీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



రాజాపూర్ : మండలంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో గల ప్రభుత్వ ప్రాథమిక కోన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని హెచ్ఎం సుధారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ప్రతి ఒక్క విద్యార్థులు తమ తమ పాత్రలో నిమిత్తమై వాళ్ల బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తూ సంతోషంగా నిర్వహి ంచారు. డీఈఓగా కే.జయశ్రీ 5వ తరగతి , ఎంఈఓగా కే. సరస్వతి 5వ తరగతి , ప్రధాన ఉపాధ్యాయులుగా కే. రోహన్ 5వ తరగతి , ప్రధానోపా ధ్యాయులుగా కే. పూజా 4వ తరగతి , ఉపాధ్యా యులుగా కే. రాఘవ 4వ తరగతి , కే.యోగేష్ 2వ తరగతి , పీఈటీగా | కే. రామ్ 3వ తరగతిలు వ్యవహరించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యా యులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు



బాలానగర్ : కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల నుంచి అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను వేతనాలు పెంచకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. మంగళవారం బాలానగర్ మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ .ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరగటంతో టీచర్లకు, ఆశా వర్కర్లకు పూట గడవటం లేదని అన్నారు. ఎన్నికల కంటే ముందు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ హామీగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీరో అకౌంట్ తెరిస్తే నల్లధనాన్ని తెచ్చి ఒక్కొక్క ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామని, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా జమ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు భద్రత కల్పించడంలో విఫలమయ్యారన్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తారని ఆశతో నాటి నుంచి ఇచ్చిన వేతనంతో కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. రూ.28వేలు ఇవ్వాలని, నాటి పోరాటాలు చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రధానమంత్రి వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ నెల 16న జరిగే సమ్మెలో అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా సీఐటీయూ అధ్యక్షులు దీప్లా నాయక్‌తో పాటు అంగన్వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : మోడీ నిరంకుశ పాలన నశించాలని, ఫిబ్రవరి 16న



దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పీ. జయలక్ష్మి పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు , మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక ప్రజా సమస్యలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని జడ్చర్ల మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. అలాగే జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ. జగన్, సీఐటీయూ జిల్లా నాయకులు టి సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మికుల హక్కులు, రైతుల జీవన ప్రమాణాలు, వ్యవసాయ కూలీల జీవనోపాధిపై అనునిత్యం దాడి చేస్తూ వారిని దారిద్ర్యరేఖ దిగువకు తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నదని, ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తున్నాదని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ కూలీలకు జీవనోపాధిగా ఉన్న ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ ఉపాధి పనిని వ్యవసాయ కూలీలకు దరిచేరనివ్వకుండా తీసేసే కుట్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా వారిని కార్మికులుగా ఆటో డ్రైవర్లుగా అడ్డమీది కూలీలుగా మార్చే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలు, కార్మికులు , నిరుద్యోగులు, ఉద్యోగులు , రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జడ్చర్ల: ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి కోరారు. మంగళవారం పోలేపల్లి సేజ్ ప్రాంతంలో వివిధ ఫ్యాక్టరీలలోని కార్మికులను కలిసి 16న సంపూర్ణంగా సమ్మెలో పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పదేళ్ల కాలంలో కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడులు గా తెచ్చి కార్మిక హక్కులను హరించిందని. సమ్మె హక్కులు కూడా హరించింది, కనీస వేతనాలు రూ. 26,000 ఇవ్వాలని పీఎఫ్ ,ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యువిటీ, పెన్షన్ తదితర సౌకర్యాలు కార్మికులందరికీ కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మోడీ కార్పొరేట్లకు వత్తాసు పాడుతున్నాడని, కార్మికుల శ్రమను దోచుకొని యాజమాన్యాలు లాభపడుతున్నాయని కార్మికులకు రావాల్సిన వేతనాలు హక్కులు హరించి కార్పోరేట్లు వేలాది కోట్లు వెనకేసుకుంటున్నారని విమర్శించారు ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి ,పోలేపల్లి సెజ్ ఇన్చార్జి సత్తయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : ఈనెల 16న జరిగే దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ ను



జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు సంగం నాయకులు ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుంది అన్నారు. గతంలో రైతులు ఆందోళనలో ఇచ్చిన హామీలను అమలు చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కార్డులను రద్దు చేసి ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచి రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, ఆటో,అమాలి, ఆశ వర్కర్స్, అంగన్వాడి, రైతుల కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. 16న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొని సమ్మె విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు, అంజిలయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

రాజాపూర్ : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి , సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో పాల్గొనాలని ఆటో వర్కర్ల యూనియన్ హమాలీ యూనియన్‌లకు పిలుపునిచ్చారు. నరేంద్రమోదీ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్, హమాలీ యూనియన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆగిన డబుల్ బెడ్రూం నిర్మాణాలు

- మూడేళ్లు కావస్తున్న పూర్తికాని ఇండ్లు
- బ్లాక్ మెయిల్ చేసే జర్నలిస్టులకు పెద్దపీట
- దబ్బులిస్తేనే ఇల్లుకడతామనడంతో బయటపడ్డ అసలు రంగు
- కాంట్రాక్టర్ వల్లే గత సబ్ కాంట్రాక్టర్ ఆత్మహత్య ప్రయత్నం
- సబ్ కాంట్రాక్టర్‌తో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా మొండిచేయి
- వాకిట అశోక్ కుమార్ అధ్యక్షులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్

నవతెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నిత్యం ప్రజల సమస్యలను పతాక శీర్షికలో ప్రచురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేసేది జర్నలిస్టులే అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిటి అశోక్ కుమార్ గుర్తు చేశారు. ఏదైనా ఘటన జరిగితే పోలీసులు అధికారుల కంటే ముందే జర్నలిస్టులు వాలిపోతారన్నారు. బాధితుల సమస్యలు పూసగుచ్చినట్లు ఫోటోలతో సహా రాస్తారన్నారు. ఎన్నో అక్రమాలను వెలికి తీసి బాధితులకు సహాయం చేస్తారని తెలిపారు. అన్ని రకాలుగా సహాయ సహకారాలు చేస్తున్న జర్నలిస్టుల ఆవాసాలు మాత్రం పూర్తి కావడం లేదనీ ఆయన అవేదన చెందారు. మూడు సంవత్సరాల క్రితం ఎస్వీఎస్ గుట్టమీద జర్నలిస్టుల కోసం శంకుస్థాపన చేసి మొదలుపెట్టిన రెండు పడకల గదులు నత్తను తలపిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన లో కీలక పాత్ర పోషించి తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి రాష్ట్ర సాధనకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమయ్యారన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి మోసం చేసింది అన్నారు . తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని మన ఉదయం ప్రత్యేక కథనం మీ కోసం అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేయడం ఇష్టం లేక మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్ . డబ్బులు ఉండి బ్లాక్ మెయిలు చేసే జర్నలిస్ట్ ఇండ్లు పూర్తి చేస్తారు, సౌమ్యంగా ఉండి డబ్బులు లేని నిజమైన పేదరికంలో మగ్గుతు అద్దె






ఇంట్లో ఉండి జీవనం కొనసాగిస్తున్న జర్నలిస్ట్ ల ఇండ్ల నిర్మాణం ప్రారంభమే చేయరా అని ఆయన ప్రశ్నించారు.డబ్బులు ఉండి కారు బంగళా ఉన్న వాళ్లకే న్యాయం చేస్తారా అని అన్నారు. డబ్బులు ఇస్తేనే మీ ఇండ్లు కడతాం అంటున్న వైనాన్ని చూస్తూ జిల్లా ప్రజలు విస్తుపోతున్నారన్నారు.3 సంవత్సరాలుగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి నిర్మాణం పూర్తి చేయక పోయిన గత నాయకులు మాత్రం జర్నలిస్ట్‌లకు ఇండ్లు ఇచ్చాం అని చెప్పుకోవడం ఒక రకం గా జర్నలిస్ట్ లను మోసం చేయడమే కాకుండా మహబూబ్ నగర్ లో జర్నలిస్ట్ లకు కొందరికి ఇండ్లు ఇచ్చి కొందరికి ఇవ్వకుండా జర్నలిస్ట్ ల మధ్య చిచ్చుపెట్టారన్నారు . కొందరికి ఎస్ వి ఎస్ ,కొందరికి జేజేఆర్ మౌలాలి గుట్ట లో , కొందరికి దివిటీ పల్లి లో ఇచ్చి ,కొందరికి ఉన్న పట్టాలను



కాన్సిల్ చేసి జర్నలిస్ట్ ల మధ్య విభేదాలు తెచ్చారన్నారు. జేజేఆర్ దగ్గర ఇచ్చిన జర్నలిస్ట్ లకు ఇప్పటి వరకు లేని బ్లాక్ నంబర్ ఇచ్చి అయోమయం లో పడేశారన్నారు. ఎస్ వీ ఎస్ ఆసుపత్రి దేవుని గుట్ట పై గతం లో కాంగ్రెస్ హయాంలో డీ కే అరుణ ఐ ఎన్ పీ ఆర్ మంత్రి గా ఉన్న సందర్భంలో జర్నలిస్ట్ లకు పట్టాలు ఇచ్చింది. తరువాతి కాలం లో తెలంగాణ ఏర్పడటం బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తో నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పాలసీ తీసుకొని వచ్చింది . అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రసాధనలో పనిచేసిన జర్నలిస్ట్ లకు కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని గత ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఎక్కడ జర్నలిస్ట్ లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు రాష్ట్ర జర్నలిస్ట్ లను టిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందన్నారు. అయితే మహబూబ్ నగర్ లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జర్నలిస్ట్ లకు కాంగ్రెస్ ఇచ్చిన పట్టాలు వాపసు తీసుకొని ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తమనీ ఇండ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి కాంట్రాక్టర్ కు పని



అప్పజెప్పారు. కాంట్రాక్టర్ మాత్రము డబ్బులు ఇచ్చిన మాజీ మంత్రి చెప్పిన వారికి కొన్ని ఇండ్లు పూర్తి చేసి . మిగతా ఇండ్లు 3 మూడు సంవత్సరాలు అయిన పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూనే ఉన్నారు. ఇదే విషయం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయన పదవి లో ఉన్నప్పుడు దృష్టికి తీసుకొని వచ్చిన కానీ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి చలనం లేకుండా పోయింది. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జర్నలిస్ట్ లకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటి కూడా పూర్తి చేయలేకపోయారు.

కొత్త ప్రభుత్వ కాలంలోనైనా..

తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అయినా జర్నలిస్టుల రెండు పడకల గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని జర్నలిస్టులు కోరుతున్నారు. ముఖ్యంగా వివక్షను తెలియజేసే పత్రిక జర్నలిస్టులపైనే వివక్ష చూపుతున్నారన్నారు. దేశ అంతర్జాతీయ రాజకీయాలను తమ కలం ద్వారా సమాజానికి తెలియజేసే జర్నలిస్టులకు అన్యాయం జరిగితే ఇక ఎవరికి చెప్పుకోవాలన్నారు .ముఖ్యంగా జర్నలిస్టుల దగ్గర డబ్బులు తీసుకొని నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి. రెండు పడకల గదుల నిర్మాణాల విషయంలో ప్రత్యేక కమిటీ ద్వారా కాంట్రాక్టర్ వ్యవహారాన్ని ఆయన నిర్మించిన ఇండ్ల తీరును పర్యవేక్షణ చేయాలి. వాస్తవాలు బయటికి తీసి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న వారిని నియంత్రించాలన్నారు. అప్పుడే నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు.

పోరాడితే రాజ్యాధికారం సాధ్యం

- బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయాదవ్



హన్వాడ : అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యం అని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ ,తహసీల్దార్ కిస్టేనాయక్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూ బ్‌నగర్ పార్లమెంటులో 65 శాతం పైగా ఉన్న బీసీ ఓటర్లు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలుగా రాజకీయ అణిచివేతకు గురవుతున్న బీసీలకు రాజ్యాధికారంలో వాటా దక్కకుండా అగ్రకులాల నాయకులు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఎన్ని కలు వచ్చినప్పుడు మాత్రమే వారికి బీసీలు గుర్తుకు వస్తారు తప్పా వారి బాగో గులు పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. పార్లమెంటు ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో అన్ని పార్టీల నుంచి వలస నాయకులు పార్లమెంట్ సీటు కోసం కాచుకొని కూర్చున్నారని అన్నారు. అడ్డగోలుగా మాయమాటలు చెప్తే ఓట్లు వేయడానికి ఈ సారి బీసీలు సిద్ధంగా లేరన్నారు. అన్ని రాజకీయ పార్టీలు స్థానికులైన బీసీలకు సీట్లు కేటాయించాలని , బీసీలకు సీటు కేటా యించిన పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేననాయకులు నర్సింలు, రాజు, వెంక టేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

యేసు క్రీస్తూ మార్గంలో నడుద్దాం

- ఆచార్య సిలువ గంటి

మహబూబ్‌నగర్ : యేసు క్రీస్తూ మార్గంలో నడుద్దామని హైదరాబాద్‌కు చెందిన ఆచార్య రెవరెండ్ సిలువ గంటి అన్నారు. జిల్లా కేంద్రం సద్దల్ గుండ్ లోని రక్షణ దుర్గం. జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం దైవసేవకుల సహవాసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సిలువగంటి క్రీస్తూ సందేశం ఇచ్చారు. యేసు క్రీస్తూ నిజమైన రక్షకుడని, ఆ ప్రేమతో మనం జీవించాలని ఐక్యత తో నడుచు కోవాలన్నారు. దేవుడి రాక, క్రీస్తులో దాగివున్న ఏడుదీప స్తంభాల గురించి వివరించారు. ఆయన వ్యాఖ్యానం చేసిన గ్రంథాలను అందజేశారు. సమావేశానికి ఉమ్మడి జిల్లా నుంచి 70కిపైగా పాస్టర్లు



హాజరయ్యారు. ఈ సమావేశంలో దాసరి శామ్యుల్, దాసరి సుందర్, ప్రేమ్ రాజ్, పీఏ దేవదాస్, విజయ్ భాస్కర్,మునీందర్,ప్రభాకర్,ఆశీర్వాదం, ఎస్.ప్రకాశ్, సురేష్, రాజారత్నం, తిమోతి యోహాన్, రమేష్, రవికుమార్, జీవన్ అబ్రహం, డీఆర్ వి ప్రసాద్, కొండన్న, వీఏఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రాజాపూర్ : మండలంలోని గుండ్లపోట్లపల్లి గ్రామనికి చెందిన కీ'శే. మాడమోని రాములు కుమార్తె మైత్రి వివాహానికి రూ.10,000/-లను బీఆర్ఎస్ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మాడమోని శ్రీను, యాదయ్య, గోపాల్, శేఖర్, శ్రీను, అజయ్ కూమార్, జంగ య్య, రవి, శివకూమార్ , బీఆర్ఎస్ నాయకులు, , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం..

రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామానికి చెందిన ఈడిగి బాలయ్య గౌడ్(75) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆయన అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000/-ల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యానాయక్, గ్రామ కో ఆప్షన్ అజీమోద్దీన్, వార్డుమెంబెర్స్ మంచాల నర్సింహులు, బత్తుల యాదయ్య గౌడ్, చాకలి ఆంజనేయులు, మంచాల మల్లేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు యాదగిరి, కుమ్మరి కిష్టయ్య, మంచాల నర్సింహులు, కృష్ణయ్య, కూమార్ గౌడ్, రాజు గౌడ్, మంచాల చెంద్రయ్యలు పాల్గొన్నారు.





జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో .. వాగ్దేవి ప్రభంజనం

- కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి

మహబూబ్‌నగర్ : జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు జనవరి 24వ తేదీ నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని తెలిపారు. ఈ ఫలితాలలో అన్విత 99.13 పర్సంటైల్ కీర్తన 95.92 పర్సంటైల్ సాధించారని అన్నారు. వీరితోపాటు ఐశ్వర్య, కస్తూరి, సాయి భరత్, రాధిక, అన్విత విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి అడ్వాన్స్‌కు ఎంపికైనట్లు వారు వెల్లడించారు. ఇంటర్మీడియట్ చదువుతూ ఇంటర్‌తో పాటు జేఈఈ జాతీయ స్థాయి పరీక్షల్లో కూడా రాణించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెలలో జరిగే రెండవ విడతలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, యాకూబ్, గోవిందరాజులు, కేశవులు, రామ్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ తొలి ఫలితాల్లో రిషీ విజయ్ కేతనం



మహబూబ్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జేఈఈ తొలి ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రిషీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారని కళాశాల డైరెక్టర్ చంద్రకళ వెంకట్ అన్నారు. మంగళవారం ఆ విద్యార్థులను అభినందించారు. జి సాకేత్ సింగ్ 96.60 పర్సంటేజీతో, వై వినయ్ రెడ్డి 97.54 పర్సంటేజ్తో ఉత్తమ ర్యాంకులు సాధించాలని తెలిపారు. మా కళాశాలకు చెందిన మొత్తం 16 మంది విద్యార్థులు ఉత్తమ పర్సంటేజీలతో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ మైపాల్ రెడ్డి , కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యపై అవగాహన సదస్సు

మిడ్జిల్ : చేయూత స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో ఉమ్మడి మిడ్జిల్ మండలంలోని తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెంకటేష్, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, భీమ్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ్, జిల్లా కలెక్టర్ , డీఈవో, ఎం ఈఓ, మండల ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి మండ లంలోని వివిధపాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఎస్సైని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల నూతన ఎస్సైగా నందకర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, మాజీ సర్పంచ్‌లు రవీందర్ రెడ్డి, గంగిరెడ్డి, మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, వైఎస్ వెంకటయ్య, వెంకట్ రెడ్డి, కావాలి మహేష్, నక్క విష్ణు, గోపి, మౌలాలి, కుమ్మరి వెంకటస్వామి, కృష్ణయ్య, చిన్నారెడ్డి, తిరుపతయ్య యాదవ్, రాంబాబు, పాల్గొన్నారు.

నూటికి నూరు శాతం సాధారణ కాన్పులు జరగాలి : జయచంద్ర మోహన్



నూటికి నూరు శాతం సాధారణ కాన్పులు జరగాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు. వనపర్తి జిల్లాలోని కాన్పులు నిర్వహించే ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు, మేనేజ్‌మెంట్ వారికీ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిజేరియన్ కాన్పులు తగ్గించాలన్నారు. సాధారణ కాన్పుల మీద గర్భిణీ స్త్రీలకు ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్స్ అవగహన కల్పించాలన్నారు. యోగ మెడిటేషన్ చేయాలన్నారు. ఆస్పత్రులలో కాన్పు అయిన తరువాత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో బర్త్ పోర్టల్ సైట్‌లో నమోదు చేయాలన్నారు. సిజేరియన్ కాన్పులకు సాధారణ కాన్పులకు వాళ్ళు తేడా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెచ్ఈ మధు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన

నవతెలంగాణ - వనపర్తి రూరల్

35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలపై మంగళవారం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలో ఉద్యాన కృషి హార్టికల్చర్ కాలేజ్ నందు వెస్టన్ ఆంధ్ర టోల్ ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ శాఖపూర్ వారు నిర్వహించిన రోడ్డు భద్రతపై జరుగుచున్నటువంటి అవగాహన కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నివారణ కంటే నిరోధన ఉత్తమమని, వాటిని అవలంభించినప్పుడు ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని ప్రమాదం సంభవించినప్పుడు బాధపడే కన్నా ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని ఆమె అన్నారు. జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలలో ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు ఆటో డ్రైవర్లకు లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రమాదాల బారిన ఎక్కువ మొత్తంలో పడే యువత వాహనాన్ని నడిపేక్రమంలో తమ కుటుంబ సభ్యులను మదిలో ఉంచుకుంటూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుతూ వాహనాన్ని నడపాలని ఆమె సూచించారు. వాహనాన్ని నడిపే క్రమంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నిర్లక్ష్యంగా అతివేగంతో వాహనాలను నడపకూడదని ప్రమాదం సంభవించడం వేగం ఈ రెండు అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని వేగాన్ని పెంచినప్పుడు ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని వేగాన్ని తగ్గించినప్పుడు ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని అంశాన్ని విద్యార్థులకు ఆమె వివరించారు. అతివేగంగా వాహనాన్ని నడిపితే ఆనందం వస్తుంది అనే ఆలోచనతో కాకుండా ప్రమాదం ఏ విధంగానైనా సంభవిస్తుందనే ఆలోచనతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్నప్పుడు ప్రమాదం జరిగిన గాయాలు కాకుండా బ్రతికే అవకాశం ఎక్కువగా ఉంటాయని ఆమె తెలిపారు. మోజర్ల కాలేజీకి మొదటి సారిగా ఎస్పీ వచ్చినందుకు కళాశాల ప్రిన్సిపాల్ బృందం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వెస్టన్ ఆంధ్ర టోల్ ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ శాఖాపూర్ ప్రాజెక్ట్ హెడ్ ఎమ్ దీప, కళాశాల డీన్ సైదయ్య, సంతోష్, ఆపరేషన్ మేనేజర్ బాలమురుగన్, మెయింటెనెన్స్ మేనేజర్ రాకేష్ గౌడ్, రూట్ మేనేజర్, టోల్ ప్లాజా సిబ్బంది, కళాశాల సిబ్బంది, పెద్దమందడి ఎస్సై శివకుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి

- వెల్లడించిన ఎస్సై శేఖర్ రెడ్డి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని కొత్తపల్లి బ్రిడ్జి దగ్గరలోని రామన్ పాడ్ బ్యాక్ నీటిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మృతుడి తల్లి అలివేలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఆత్మకూర్ పట్టణ కేంద్రానికి చెందిన వాకిటి నాగరాజు(35) తండ్రి వాకిటి సత్యన్న అనే వ్యక్తి కొత్తపల్లి బ్రిడ్జి సమీపంలోని రామన్ పాడ్ బ్యాక్ నీటిలో ఉదయం 8గంటల సమయాన చేపల వేటకు వెళ్లాడన్నారు. ప్రమాదవశాత్తు చేపల వలకాలకు తట్టుకోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడని సూచించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పంచనామా తరువాత కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నట్లు వెల్లడించారు.

కానిస్టేబుల్ ఎంపికైన విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్ దిన్నెలో ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికైన మిట్ట కదుపుల భాస్కర్, మిట్ట కదుపుల శివకుమార్, వారి తల్లిదండ్రులను బక్కన్న, నరసింహాలను గ్రామ మాజీ సర్పంచ్ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి విక్రం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, డీలర్ సింగయ్య శెట్టి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, డైరెక్టర్ ఎల్లస్వామి, మాజీ సర్పంచ్ కురుమయ్య, గ్రామస్తులు, రైతులు కలిసి పాఠశాల ఆవరణంలో ఘనంగా పూలమాల శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనకబడిన గోపాలదిన్నె గ్రామంలో ఉన్నత చదువులు చదువుతూ పోటీ పరీక్షల్లో కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం పట్ల భాస్కర్, శివకుమార్‌లను అభినందించారు. పాఠశాల విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు అవరోధించాలని కోరారు. కానిస్టేబుల్‌కి ఎంపికైన వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాల గౌడ్, గ్రామస్తులు, రైతులు వెంకటయ్య నడిపి కృష్ణయ్య రాజు, సుధాకర్, శాంతయ్య, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్
- వామపక్ష, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ - వనపర్తి

కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ రాష్ట్ర ప్రజలంతా ప్రతిఘటనకు పూనుకోవాలని, దాని ఫలితంగా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో వామపక్ష, ప్రజా సంఘాల నాయకులతో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయిందన్నారు. ప్రతి ఏడాది పేదల సంఖ్య పెరుగుతుందన్నారు. ఆక్స్ ఫామ్ నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్నారన్నారు. తమ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, ప్రపంచ దేశాల చూపంత ఇండియా వైపే ఉన్నదని పీఎం మోడీ గొప్పలు చెప్పుకోవడం సరైనది కాదన్నారు. ఇన్నాళ్లు సంక్షేమ పథకాలను కోత పెడుతూ కార్పొరేట్ శక్తులను పెంచి పోషించిన మోడీ ప్రభుత్వం, రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. రామ జన్మభూమిలో అయోధ్య నిర్మాణంతో ప్రపంచాన్ని ఆకర్షించాలని చేసిన కుయుక్తులు చాలానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రైతాంగం పోరాటం చేయడంతో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నట్లు హామీ ఇచ్చిందన్నారు. కానీ వాటిని ఇప్పటివరకు అమలు చేయలేదని కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్రాత్మకమైన ఆందోళన సందర్భంగా చనిపోయిన రైతులు ఎందరో ఉన్నారన్నారు. దేశంలో ఇప్పటికీ 750మంది రైతులకు పరిహారం ఇవ్వలేదన్నారు. రైతు నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులు ఎన్నో ఉన్నాయని చివరకు జైలు పాలు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పథకాన్ని నీరుగార్చాలని చూస్తోందని, ఆ పథకానికి బడ్జెట్‌లో నిధులు క్రమంగా తగ్గిస్తూ వస్తుందన్నారు. కేంద్రం అశాస్త్రీయంగా నిర్ణయించిన కనీస మద్దతు ధరల కంటే తక్కువకు అమ్మడం వల్ల ఏటా రైతులు నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నారన్నారు. దేశవ్యాప్తంగా కౌలు రైతుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వారికి రక్షణ చర్యలు తీసుకోవడం లేదన్నారు. 10ఏండ్ల కాలంలో కరువులు వరదల కారణంగా 28,550 కోట్ల విలువైన పంటలను రైతులు నష్టపోయారన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ధరకు సేకరించి ప్రాసెస్ చేసి అమ్మడం వల్ల అధిక లాభాలు వస్తాయని గమనించిన కార్పొరేట్ సంస్థలు చట్టాలను చేయిస్తున్నాయని మండిపడ్డారు. శాంత కుమార్ కమిషన్ సూచనల మేరకు ఎరువుల సబ్సిడీని క్రమంగా తగ్గిస్తుందన్నారు. ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే ఎఫ్‌సీఐ నాఫెట్ సంస్థలను ఎత్తివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. విత్తన టెక్నాలజీని విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడం ద్వారానే వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత ఏమిటో అర్థం అవుతుందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యకి ఆర్యా చరణ కమిటీల పిలుపులను ప్రజలందరూ భాగస్వాములు జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఉపాధి కూలీలకు ప్రతి వ్యక్తికి 2500 రోజుల పని 600 రోజు వారి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటకు మినిమం సపోర్ట్ ప్రైస్ చెల్లిస్తామని ఇచ్చిన హామీని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకో లేదన్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తార్మాలు చేస్తూ హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళుతుందని తెలిపారు. ఫలితంగా దేశంలో లౌకిక శక్తులను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలిపిస్తే నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన అంశాలలో దేశం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ముఖ్యంగా దేశంలో ఆకలి చావులు పెరుగుతాయన్నారు. దేశంలో విభిన్న మతాలు కులాలు సంఘటితంగా ముందుకు సాగుతున్నాయని, అందుకు విరుద్ధంగా హిందూ రాజ్య స్థాపన ధ్యేయంగా బీజేపీ పని చేస్తుందన్నారు. కార్మిక వర్గ ప్రజల ఐక్యతను కాపాడేందుకు ప్రజల సంపదను సహజ వనరులను స్వదేశీ విదేశీ దోపిడీదారులకు దోచిపెట్టకుండా దేశంలోని ప్రజలు కార్మికులంతా ప్రతికటించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ ప్రతిఘటనతోనే మన దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న చేపట్టబోయే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు లక్షలాదిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతు ధర గ్యారంటీ చేసే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి రైతులందరికీ ఒకేసారి రుణమాఫీ చేయాలని 60 ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడేలా మార్చాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ప్రతి ఒక్కరికి రూ.26 వేలు ఇవ్వాలని, పెన్షన్ రూ.10 వేలు అందరికీ చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి కూలీలకు లబ్ధి చేకూర్చాలన్నారు. రైల్వే రక్షణ, విద్యుత్, సహా ప్రభుత్వ రంగ సంస్థలను పబ్లిక్ సర్వీస్‌లను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్‌ను రద్దు చేయాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి 14 రకాల నిత్యావసరాల వస్తువులను అందించాలని ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేసి కాంట్రాక్టు పద్ధతిని నిలిపివేయాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడేలా మార్చాలన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. అందరికీ గృహ వసతి కల్పించి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందివ్వాలని కోరారు. దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళలపై దాడులను అరికట్టేందుకు సామాజిక న్యాయాన్ని అమలు చేయాలన్నారు. ధనవంతులపై పన్ను విధించాలని, కార్పొరేట్ పనులు పెంచాలని, సంపద పన్ను ను ప్రవేశపెట్టాలన్నారు. కేంద్ర హోం మంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మునిరోద్దీన్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, సీఐటీయూ నాయకులు రాబర్ట్ ప్రసంగించారు. ఫిబ్రవరి 16న చేపట్టబోయే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బందులో అన్ని రకాల కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ముస్లిం, మైనార్టీ, క్రిస్టియన్ సంఘాలు, మత పెద్దలు తమ నిరసనను ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక చర్యలను ప్రతిగటించేలా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



వీపనగండ్ల : ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని రంగవరం గ్రామంలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కార్మికుల రైతులు, వ్యవసాయ కూలీలు, వివిధ రంగాల కార్మికులు గ్రామీణ బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నిరంజన్, రైతు సంఘం నాయకులు వెంకటయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఫిబ్రవరి 16న గ్రామీణ బద్‌ను జయప్రదం చేయండి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు, వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు స్కీం వర్కర్లు అనేక రంగాల కార్మికులు గ్రామీణ బంద్‌లో పాల్గొనాలని స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని పేద మధ్యతరగతి రైతులకు అందరికీ రుణమాఫీ చేయాలని కనీస వేతనం రూ.26వేలు, రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి 200 పని దినాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టం చేయాలని అందరికీ గృహ వసతి కల్పించాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామన్నారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, పేదలంతా ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో ఉపాధి కూలీలు కృపదానం రత్నం, దావీదు, లక్ష్మమ్మ, వెంకటమ్మ, లక్ష్మమ్మ చిన్నమ్మ బుచ్చన్న, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



రైతు కూలీల గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె రైతు కూలీల గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు అన్నారు. వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి పదేండ్లయ్యిందని, మోడీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని పెట్రోలు, డీజీలు, వంట గ్యాస్ ధరలు 243శాతం పెంచారని, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందెలా ఉన్నాయి. జీఎస్టీ పేరుతో ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ 20కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఒక్క కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భారత దేశ రాజ్యాంగం లౌకిక రాజ్యాంగం లౌకిక రాజ్యాంగాన్ని తుంగలోకి మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని ప్రయత్నం చేస్తున్నారు. మత తత్వ విధానాలు మత ఉన్మాదపు చర్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇటీవల జనవరి 22న రామాలయ ప్రారంభం, ప్రాణ ప్రతిష్ట పేరుతో రాజకీయం చేశారన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మతం అనేది వ్యక్తిగతం ఎవరి దేవుని వాళ్ళు పూజించుకోవచ్చన్నారు. కానీ మతం పేరు మీద రాజకీయం చేయరాదన్నారు. దానివల్ల మన ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. కాబట్టి బీజేపీ విధానాలను అప్రమత్తంగా అర్థం చేసుకోవాలన్నారు. నరేంద్ర మోడీ ప్రజావ్యతిరేక కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె రైతు కూలీల గ్రామీణ బంద్‌కు బీజేపీ అనుబంధ సంఘం బీఎంఎస్ తప్ప అన్ని సంఘాలు మద్దతిచ్చాయన్నారు. కాబట్టి సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సీఐటీయూ నాయకులు మద్దిలేటి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అరుణ, హైమావతి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్యామల, హమాలీల అధ్యక్షులు బాలయ్య, నాయకులు రామస్వామి, నరసింహ, కృష్ణయ్య, జింకల స్వామి, మల్లేష్, సాదిక్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ వెంకటమ్మ పాల్గొన్నారు.



కొత్తకోట పోలీస్ స్టేషన్ తనిఖీ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

కొత్తకోట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ నందు గల పెండింగ్ కేసులను అడిగి తెలుసుకున్నారు. నమోదైన కేసులలో నిందితులకు సంబంధించిన అరెస్టు కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై ఎస్సై మంజునాథ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు. స్టేషన్ వారిగా యూఐ కేసులు తగ్గించుకోవాలని, నిర్ణీత గడువుల్లోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని ఎస్సైకి సూచించారు. క్రైమ్ అగెనెస్ట్, ఉమెన్, బాలికల మిస్సింగ్, ఆస్తులకు సంబంధించిన కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్‌పీసీ తదితర కేసులను, మిస్సింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి త్వరగా పట్టుకునేలా చేయాలని ఆమె ఆదేశించారు. అరెస్టులు, చార్జిషీట్లు, సామాన్లు నాన్బెలబుల్ వారెంట్లు, పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్షదారులు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడేలా అన్ని ఆధారాలు సేకరించి చార్జిషీట్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని తప్పిపోయిన వారిని పట్టుకుని నిబద్ధత చూపించాలని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలని ఆమె తెలిపారు. బీట్లు, టికెట్స్ ఏర్పాటు చేసుకుని తరచుగా బీట్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారుల పైన వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ముందస్తు చర్యలు చేపట్టాలని వాహన తనిఖీలు చేపట్టి ఎంవీ చట్టం ప్రకారం జరిమానలు విధిస్తూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్‌ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై మట్కా, పేకాట అక్రమ మద్యం రవాణపై ముందస్తు సమాచారం సేకరించి వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేయాలని, ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించి, పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలని ఆమె తెలిపారు.



విద్యార్థులు లక్ష్యసాధనతో ఉన్నతస్థాయికి ఎదగాలి

• చీఫ్ అడ్వైజర్ కొత్తపల్లి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

విద్యార్థులు లక్ష్యసాధనతో ఉన్నతస్థాయికి ఎదగాలని సీఎల్ఆర్ విద్యాసంస్థల చీఫ్ అడ్వైజర్ కొత్తపల్లి లక్ష్మారెడ్డి, కరస్పాండెంట్ వి.రాజమహేందర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శివగంగా ఫంక్షన్ హాల్‌లో సీఎల్ఆర్ విద్యాసంస్థలోని ఆర్‌జీ.రెడ్డి జూనియర్ కళాశాల, గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తాము 35ఏళ్ల క్రింద సేవా దృక్పథంతో నిర్మించిన సీఎల్ఆర్ సంస్థలు ఈ ప్రాంతపు విద్యార్థులకు మెరుగైన విద్య సేవలు అందిస్తున్నాయని ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థితికి చేరడం ఆనందాన్ని కలిగించిందని, తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ విద్యాసంస్థలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఐపీఎస్, ఐఆర్ఎస్ వంటి ఉన్నత స్థాయి ఉద్యోగులతో పాటు ఇతర శాఖలో కూడా ఉద్యోగాలు పొందడం జరిగిందన్నారు. అనంతరం ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగులు సాధించిన ఈ కళాశాల విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కోశాధికారి చీమర్ల మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ ఎం.పర్వత రెడ్డి, రాజేందర్ రెడ్డి, కొత్తపల్లి సితారెడ్డి, ప్రిన్సిపల్స్ ఎస్.సందీప్ కుమార్, మర్యాద ప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన లెనిన్ గౌడ్‌ని మంగళవారం వెల్టూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మాజీ సర్పంచ్ గుండెమోని లింగమయ్య యాదవ్, మల్లేష్, సాయిబాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పేద మహిళకు కుట్టుమిషన్ వితరణ



నవతెలంగాణ-కందనూలు

మాజీ గవర్నర్ రాధాకృష్ణ కూతురు నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ సభ్యురాలు డా.సాయి వీణా, రాకేష్‌ల పెళ్ళి రోజు సందర్భంగా బావాజీపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబం సంగీత, నరేందర్ దంపతులకు కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ తమ, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన పుట్టినరోజు, పెళ్లిరోజు ఇంకా ఏవైనా ప్రత్యేక రోజులలో ఒక సేవా కార్యక్రమం నిర్వహించడం అలవాటుగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు, రీజియన్ కాన్ఫరెన్స్ కోశాధికారి ఆడిటర్ గోపాల కృష్ణ, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు తెప్ప శ్రీను, ప్రేమాకుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఎస్సైకి ఘన సన్మానం



నవతెలంగాణ-వంగూరు

మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై పి.మహేందర్‌కు మంగళవారం మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంతు, మండల అధ్యక్షులు విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతకు విఘాతం కలిగించకుండా అందరూ సహకరించినట్లయితే శాంతియుతంగా సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంతయ్య, జలంధర్, నందు, రాజు, బాలస్వామి, కృష్ణ, తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..



నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా నేహ తబస్సుం, డీఈఓగా మాసూంబాబాలు, విద్యార్థులు 35మంది ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. విద్యాబోధనలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయులు హబీబా, మునిసా బేగం, శివకుమార్, చెన్నయ్య, పత్య శ్రీనివాసరావు, యాదయ్యగౌడ్, జగ్యా, భరత్‌కుమార్, పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు

నవ తెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండల కేంద్రంలో డిస్టిక్ లీగల్ మెట్రాలజీ ఆఫీసర్స్, జిల్లా తూనికల్ అధికారి వి.అశోక్ రావు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలో కిరాణ షాపులు, గోల్డ్ షాపులు, చికెన్ షాప్‌లలో, ఇతర ప్రదేశాలలో అధికారులు తనిఖీలు చేపట్టారు. తూనికల, కొలతలు తనిఖీ చేసి తక్కువ తూకాలు జోకిన వారిపై, అలాగే ముద్రవేయని కాంటాలను వాడుతున్న వారిపై చర్యలు తీసుకొని, వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాలలో గానీ, మెజర్మెంట్లలో గానీ చట్ట విరుద్ధమైన ప్యాకేజీలు, ఎంఆర్‌పీ రేట్ల కంటే ఎక్కువ రేట్లను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అమాయకమైన ప్రజలను మోసం చేసి వారి సంపాదన కష్టార్జితాని తినేవారిపై ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలలో పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఆరు కేసులు నమోదు చేసి జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఇకపై ఇటువంటిచర్యలకు పాల్పడవద్దని ఆయన హెచ్చరించారు. ప్రజాధనాన్ని ఎవరు దోచుకున్న సహించేది లేదని వారిపై తీవ్రమైనటువంటి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఫెయిర్‌కు 6 ప్రదర్శనలు ఎంపిక : డీఈఓ

నవతెలంగాణ-కందనూలు

జనవరి 1 నుండి18 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఇన్‌స్పైర్ జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌కు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి 6 ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, గైడ్ టీచర్లను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూడుకుర్తి విద్యార్థిని అనిత రూపొందించిన వీడర్ టూల్ మిషన్, 2.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐతోల్ విద్యార్థిని సంధ్య రూపొందించిన ఆటోమెటిక్ రోడ్ రిఫ్లెక్టర్ లైట్, 3.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, నాగర్‌కర్నూల్ విద్యార్థిని మీనా రూపొందించిన అడ్వాన్స్ సెక్యూరిటీ అండ్ ఆటోమేషన్ మెట్రో ట్రైన్, 4.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, అచ్చంపేట విద్యార్థిని అంజలి రూపొందించిన పేషంట్ అండ్ హ్యాండ్ క్యాప్డ్ పీపుల్ లిఫ్ట్ అండ్ ట్రాన్స్‌ఫర్ చైర్, 5.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిరసవాడ విద్యార్థిని హరియాక్ష రూపొందించిన మల్టీ యూజ్ ఫుల్ టూల్ ఫర్ అన్ కమ్యూనికేటెడ్ పీపుల్, 6.సంఘమిత్ర పాఠశాల నాగర్‌కర్నూల్ విద్యార్థిని కరుణ రూపొందించిన డస్ట్ ఫ్రీ డస్టర్ అనే ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయన్నారు. రాష్ట్రస్థాయి తేదీలను త్వరలో ప్రకటిస్తారని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి : కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ, మైనింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ సమావేశ భవనంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు కావలసిన ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయని, కొత్త రీచ్‌లను ప్రజల అవసరాల రీత్యా అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజలకు ఇసుక కొరత లేకుండా చూడాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా అరికట్టాల్సిన బాధ్యత పోలీస్ శాఖదేనని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలించే ట్రాక్టర్లను, టిప్పర్లను సీజ్ చేసి, అట్టి వాహన యజమానులపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అక్రమంగా ఇసుకను తరలించుకుపోయే వాహనాలను గుర్తించి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక పాలసీని సమర్థవంతంగా అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మైన్స్ శాఖ అధికారుల నుండి ఇప్పటివరకు జిల్లాలో గల రీచ్‌ల నుంచి తీసిన ఇసుక, మిగతా బ్యాలెన్స్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక తరలించే వాహనాను నిర్దిష్ట సమయాలలోనే అనుమతించాలని పోలీస్ శాఖకు స్పష్టం చేసినారు. ఇసుక తర లింపుకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుక తరలించే వాహనాలలో రసీదులను క్షుణ్ణంగా పరిశీలించి, ఓవర్ లోడ్‌తో వెళ్లే టిప్పర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, మైన్స్ ఏ.డి సాంబశివరావు, డీఎస్పీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమీకృత ఆఫీసుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొందిల రామయ్య అన్నారు. మంగళవారం కలెక్టర్ ఏవో పరిపాలన అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతన కలెక్టరేట్ల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కొత్త భవంతులను నిర్మించి ఆధునిక సదుపాయాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం అందులో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి మాత్రంలి మూడు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా కార్మికులతో పని చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేవలం 14మంది సిబ్బందితో కలెక్టరేట్ పరిశుభ్రంగా ఉంచడం ఎంతవరకు సాధ్యమని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం రూ.7,500 వేతనమిచ్చి కనీసం పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని వివిధ కలెక్టరేట్ల కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి రూ.12,500 వేతనం ఇస్తూ నాగర్‌కర్నూల్‌లో మాత్రం కేవలం రూ.8500 వేతనం ఇస్తూ ఈఎస్ఐ, పీఎఫ్ యూనిఫామ్ అమలు చేయకుండా పని చేయిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం పదేళ్లు గడిచిపోయిన కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయకపోగా ఆ వ్యవస్థను పెంచి పోషించిందన్నారు. కార్మికులకు ప్రతినెల 5వ తేదీ లోపల వేతనం ఇవ్వాల్సిన కాంట్రాక్టర్లు మూడు, నాలుగు నెలవుతున్న వేతనం ఇవ్వకుండా కార్మికులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా కలెక్టర్ కార్యాలయం సమీకృత ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బందికి వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలివేలమ్మ, జరీనా, గౌసియా, భాగ్యమ్మ, సుజాత, కృష్ణవేణి, ఎల్లమ్మ మంజుల, వెంకటమ్మ, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.



వేరుశనగ మద్దతు ధరకై రైతుల ఆందోళన



నవ తెలంగాణ-కందనూలు

వేరుశనగ పంటకి మద్దతు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో నీ మార్కెట్లలో వేరుశనగ రైతులను వ్యాపారులు నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్‌కు 1,700 క్వింటాళ్ల వేరుశనగ వచ్చిందని, 201మంది రైతులు మార్కెట్‌కు వచ్చారని ఉదయం 11గంటల నుంచి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిటీ మార్కెట్ కమిటీ కార్యదర్శి వ్యాపారులతో దాదాపు 4గంటల సేపు వాగ్వాదం జరిగింది. మార్కెట్లోని వ్యాపారులు కుమ్మక్కై తక్కువ ధరకే ధరలను కోట్ చేశారని ఆయన దుయ్యబట్టారు. బహిరంగ మార్కెట్లో వేరుశనగకు ఎంతో డిమాండ్ ఉన్నా వ్యాపారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతుల అమాయకత్వాన్ని వ్యాపారులు ఆసరాగా చేసుకొని కోట్లకు పడగలెత్తుతున్నారని రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారన్నారు. రైతులు ఎండానక, వాననక అడవి పందులు, తెగుళ్ల నుండి పంటలను కాపాడుకొని చివరికి మార్కెట్‌లో వ్యాపారులతో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేరుశనగ రైతులు నష్టపోవడానికి కారణం ప్రభుత్వమేనని ప్రభుత్వ రంగ సంస్థ 'మార్క్ఫెడ్ ఆయిల్ షెడ్' ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవంగా రైతులకి పెట్టుబడి ఖర్చులు పెరిగి ఉత్పత్తి ఖర్చు పెరిగినందున కనీసం రూ.10వేలైనా మద్దతు ధర ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నాగంకర్నూల్ సీఐ కనకయ్య జోక్యం చేసుకొని రైతు సంఘం నాయకులు, రైతులు మార్కెట్ కార్యదర్శి వ్యాపారులతో చర్చించి క్వింటాలకు రూ.100 చొప్పున ధర పెంచి సమస్యను సద్దుమణిగే విధంగా చేశారు. వ్యవసాయ మార్కెట్‌లో రైతులు పంటను అమ్మిన తర్వాత ట్రేడర్స్ ద్వారా ఒరిజినల్ బిల్లులు ఇప్పించాలని మార్కెట్ కార్యదర్శికి సూచించారు. అదేవిధంగా రైతుల నుండి కమిషన్ ఐదు రూపాయలు వసూలు చేస్తున్నారని కార్యదర్శిని నిలదీయగా నిబంధన ప్రకారంగా రెండు రూపాయలే కమిషన్ ఇవ్వండని, అధిక కమిషన్ వసూలు చేసినట్లు తమ దృష్టికి తీసుకువస్తే పై అధికారులకు ఫిర్యాదు చేసి లైసెన్స్ రద్దు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మార్కెట్‌లో మంచినీరు, విశ్రాంత గదులు, తక్కువ ధరకు భోజనం, కవర్లు రైతులకు అందుబాటులో ఉంచాలని మార్కెట్ కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ పి.శివశంకర్, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, బాలరాజు, నరేందర్ రెడ్డి, రైతులు జంగయ్య, కిష్టయ్య కురువమ్మ, శాంతయ్య లింగమ్మ కేశవులు, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్



నవతెలంగాణ-కందనూలు

ప్రజాసంఘాలు ఏఐటీయూసీ, బీకేఎంయూ, ఏఐకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మణాచారి భవన్‌లో కార్యకర్తల సమావేశం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కోళ్ల యేసయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లు కార్మిక దోపిడీ సాధనాలన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమతమ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశ వ్యాపితంగా కార్మిక సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కార్మిక నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్మిక నాయకత్వం ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని, కార్మికులకు జీతాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ పరం చేస్తుందని ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో కార్మికులు, రైతు సంఘాల కార్మికులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణజీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.రవీందర్, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చినపాగ శ్రీనివాసులు, హమాలీ సంఘం జిల్లా నాయకులు వాడాల బాలపీర్ పాల్గొన్నారు.



ఊరుకొండలో..

ఊరుకొండ : కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ.. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలందరూ పాల్గొని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీ.ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోనీ నేతాజీ చౌక్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల నాయకులు చంద్రయ్య, నాయకులు జంగయ్య, పద్మమ్మ, శంకరమ్మ, నారాయణ, చంద్రయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ నాయకురాలు కృష్ణమ్మ, మల్లేశ్వరి, ఉపాధి హామీ పథకం కూలీలు జంగమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకు మూడు వారాల పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని గోపులాపూర్‌లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. అనంతరం ఆయన మాటాడుతూ గతంలో పనిచేసిన ఉపాధి హామీ కూలీలకు మూడు వారాల పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీని ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కిష్టయ్య, గంగమ్మ, లక్ష్మి, రాజు, రజిత, ఎల్లయ్య, శశికళ, బత్తిని లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..



తాడూర్‌లో..

తాడూర్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వైఫల్యాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త జరిగే గ్రామీణ బంద్, సమ్మె వాల్ పోస్టర్లు మంగళవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ ప్రజలందరూ గ్రామీణ బందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, మతతత్వ ధోరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, జంగయ్య, బాలయ్య, కురుమయ్య, నరసమ్మ, ఎల్లమ్మ కేశమ్మ పాల్గొన్నారు.

కేసీఆర్ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఉప్పునుంతల

రాష్ట్ర అధీనంలో ఉన్న ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి అధీనంలో అప్పజెప్పితే మునుముందు రాష్ట్రంలో నీటిని వాడుకోవాలో చాలా ఇబ్బందులు అవుతాయని తెలంగాణ ఉద్యమకారుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇచ్చిన పిలుపుమేరకు ఉప్పునుంతల మండలం నుండి మంగళవారం బీఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవీందర్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నల్గొండ మీటింగ్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం అప్పజెప్పమని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం పదేండ్ల నుండి కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పకుండా కాపాడుకుంటూ వచ్చిన కేసీఆర్ ఈ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి ప్రాజెక్టులను అప్పజెప్పాలని పూనుకున్నారని, దానిని పసిగట్టిన కేసీఆర్ నల్లగొండ మీటింగ్‌కు మరో తెలంగాణ మా ఉద్యమంలా బయలుదేరాలని చెప్పడంతో మండలం నుండి బాలునాయక్ మాజీ సర్పంచుల ప్రసిడెంట్ వివిధ గ్రామాల బీఆర్ఎస్ గ్రామాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు బయలుదేరారు.





కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండకు బయలుదేరారు. బీఆర్ఎస్ నాయకులు కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు నల్గొండలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. కృష్ణా జలాల పరిరక్షణ, నీటి కేటాయింపుల్లో కేఆర్ఎంబీ పక్షపాతాన్ని నిరసిస్తూ భారీ బహిరంగా సభను విజయ వంతం చేయాలని పార్టీ నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాలెం వెంకన్న, అమ్మవార్లకు లక్షా పుష్పార్చన

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అలువేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి, అమ్మవార్లకు బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడవరోజు మంగళవారం ఆలయంలో వైభవంగా లక్ష పుష్పార్చన వేద పండితులు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడవ రామానుజాచార్యులు తెలిపారు. స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను హనుమంత వాహన సేవపై దేవాలయం దగ్గర నుండి గ్రామ పురవీధుల గుండా మేళతాళాల వాయిద్యాలతో, భక్తి శ్రద్ధలతో భక్తులుస్వామి అమ్మవార్లకు పురవీధులలో హారతులతో స్వాగతం పలికారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు చైర్మన్ జున్ను శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈవో సీహెచ్ రంగారావు, గంధం వెంకటేష్, గాలి సురేందర్, సొప్పరి వెంకటయ్య, దేవాలయ సేవ పరులు శివ, జగదీష్, శివకుమార్, బాలరాజ్, బాలయ్య, ఆలయ అర్చకులు జయంత్ శర్మ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఫిబ్రవరి 14, 2024 www.navatelangana.com

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ అసదుల్లా



వనపర్తి : వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు స్థానంలో మంగళవారం మొహమ్మద్ అసదుల్లా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అదనపు కలెక్టర్ కు ఎ. ఒ . భానుప్రకాష్ పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ అసదుల్ల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అదనపు కలెక్టర్ గా పనిచేసిన ఎస్. తిరుపతి రావు కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ రెవెన్యూ కు బాధ్యతలు అప్పగించి కూర్చోబెట్టారు.

నల్గొండ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



తిమ్మాజీపేట : కృష్ణానది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం మాజీ సీఎం కేసీఆర్ మంగళవారం నల్గొండలో నిర్వహించిన బహిరంగ సభకు బీఆర్ ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తిమ్మాజీపేట మండల కేంద్రంలోని ఈడెన్ గార్డెన్ కు చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వాహనాల ముందర జెండా ఊపీ ప్రారంభించారు. సమన్వయంతో ముందుకు వెళ్లాలని వేగం వద్దని. సభ స్థలానికి చేరుకోవడమే ముఖ్యమని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ , సింగిల్ విండో మార్కెట్ డైరెక్టర్ శ్రీరామ్, పార్టీ నాయకులు అయుబ్ ఖాన్ , వెంకటేష్ , నర్సిరెడ్డి , వెంకటస్వామి , శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



పెండింగ్ బిల్లులు చెల్లించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి , వారికి కనీస వేతనాలు అమలు చేయాలనీ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గద్వాల పట్టణంలో వివిధ రంగాల కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం గత 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించి, కనీస వేతనాలు అమలు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దశాబ్దాల నుంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు . పథకం ప్రారంభమైన కొత్తలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాలుగా 90:10 నిష్పత్తిలో నిధులు ఇచ్చేవని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తన వాటాను 60 శాతనికి తగ్గించుకొని ఇస్తున్నదని అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడి తన వాటాగా మొత్తాన్ని వెంటనే ఇవ్వడం లేదని, దీంతో నెలల తరబడి కార్మికుల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాపోయారు. పలితంగా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు, ప్రభుత్వం అధికారంలో మారిన ప్రతిసారి మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు ఎక్కువయ్యాయని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ధరలకు బయట నిత్యావ సరల ధరలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. దశాబ్దాల తరబడి మధ్యాహ్న భోజన ఏజెన్సీలో పనిచేస్తున్న కార్మికులను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందన్నారు.మధ్యాహ్న భోజనం ప్రైవేటీకరణకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను కార్మిక వర్గం ఐక్యంగా ఉండి ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. దేశంలో 39 శాతం విద్యార్థులు పౌష్టికాహార లోపంతో బాధప డుతున్నారని, అలాంటి విద్యార్థుల కోసం, సామాజిక న్యాయం పెంపొంది ంచడం కోసం ఉపయోగపడే మధ్యాహ్న భోజనాన్ని సామజిక బాధ్యతగా చూడాలే తప్పా భారంగా భావించరాదని హితవుపలికారు.మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రాజేష్ , మధ్యాహ్నం భోజనం కార్మికులు చాంద్ బాషా ,రాజు, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొర్ల వద్ద కాపర్లను నియమించాలి

- పశువుల వైద్యాధికారి శిరీష



ఉండవల్లి : గొర్రెల కాపరుల యజమానులు గొర్రెల వద్ద గొర్రెల కాపర్ల ని ఏర్పాటు చేసి మంద కాచుకోవడానికి వెళ్లాలని పశువైద్యాధికారి శిరీష సూచించారు. చిన్నపిల్లలు కుక్కల దాటికి బలైపోయి గొర్రెల యజమానులు తీవ్ర నష్టాల పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వం నుంచి ఏమైనా ఇన్సూరెన్స్ సౌకర్యం, బీమా వసతులు ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. మంగళవారం రాత్రి వేళలో దాదాపు 50 గొర్రె పిల్లలు మృతి చెందినట్లు తెలిపారు. కంచిపాడు గ్రామంలోని గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో చిన్నగొర్రెలు మృతి చెందినట్లుపేర్కొన్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసు కున్నాయని అన్నారు. గొర్ల కాపర్లు నిర్లక్ష్యం మూలంగా తీవ్ర నష్టాలు పాలవుతున్నట్లుపేర్కొన్నారు. తక్కశిలా ,మారమునగాల, ఉండవల్లి గ్రామా ల్లోనూ గొర్రెలు ఎక్కువగా ఉన్నాయని, పశువుల సంపద పెంపొంది ంచేందుకు ప్రభుత్వ అనేక చర్యలు తీసుకుంటుందని, వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత కూడా గొర్రెల యజమానులపై ఉన్నదని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. కంచిపాడులో మృతి చెందిన గొర్రెలను విచారించి ప్రభుత్వపరంగా న్యాయం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాత్రి వేళల్లో కూడా గొర్రెల మందను కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టూ కంచెను ఏర్పాటు చేసుకొని జంతువులు లోపల ప్రవేశించకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీ వెంకట్ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న నారాబ్రాహ్మణి

అలంపూర్ : ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలను నారా లోకేష్‌సతీమణి నారా బ్రాహ్మణి మంగళవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు, చైర్మన్ చిన్నకృష్ణయ్య, కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ జ్ఞాపికను అందజేసి, ఆలయ వస్త్రాలతో సత్కరించారు. వీరి వెంబడి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎస్.ఆంజనేయులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కార్యదర్శి చంద్రశేఖర్ నాయుడు, రవియాదవ్ తెలుగుదేశం కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

జోగులాంబ దేవి నిజరూప దర్శనం..

జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం జోగులాంబ దేవి నిజరూప దర్శనం ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటల నుంచి మహా పూర్ణాహుతి, సహస్ర ఘటాలకు కలశ పూజ,జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం, సహస్ర ఘటాభిషేకం, అనంతరం సాయంత్రం 4గంటలకు జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమాలో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



అసౌకర్యాల మధ్య 'వసతిగృహం'

- అద్దె భవనంలో హాస్టల్
- శిథిలావస్థకు చేరిన భవనం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో విద్యార్థులు
- నూతనభవనం నిర్మించాలని వేడుకోలు

ఉండవల్లి : ఒక పక్క ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని చెబుతున్న ఆచరణలో అమలుకు నోచుకోవడంలేదనే ఆరోపణలు లేకపోలేదు. వసతిగృహంలోని విద్యార్థులకు అన్నీ సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు విద్యావంతులు విమర్శిస్తున్నారు. అసౌకర్యాల మధ్యనే విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నరు. ఉండవల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో వదిలేశారు. అద్దె భవనం సంక్షేమ హాస్టల్‌ను కొనసాగుతున్నప్పటికీ మరుగుదొడ్లు ,మూత్రశాలలు, నీటి వసతులు కరువై అసౌకర్యాల మధ్య హాస్టల్ కొనసాగుతుంది. ఉన్నతా ధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వసతిగృహంలోని పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. దీంతో కొంతమంది విద్యార్థులు హాస్టల్‌లో ఉండలేక ఇండ్ల దగ్గర నుంచి చదువుకున్న పరిస్థితి. సమీప గ్రామాల్లోని విద్యార్థులు. హాస్టల్లో సీటు పొందినప్పటికీ సరైన వసతులు లేక హాస్టల్లో భోజనాలు చేసి ఇండ్ల దగ్గర ఉండి చదువుకునే పరిస్థితి నెలకొందని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అందుబాటులో ఉండని వార్డెన్..

హాస్టల్లోనే ఉండి విద్యార్థుల బాగోగులు చూసుకునే హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకుండా మెనూ ప్రకారం భోజనం లేకపోవడంతో విద్యార్థులు తినలేక కడుపు మాడ్చుకొని చదువుకునే పరిస్థితి. రోజు గుడ్డు వారానికి రెండుసార్లు మటన్, చికెన్‌తో పౌష్టికాహారం ఇవ్వాల్సి ఉండగా ఆకుకూరలు వంటి భోజనాలు అసలు వడ్డించని పరిస్థితి. హాస్టల్లో 60 మంది విద్యార్థులు అడ్మిషన్ ఉండగా





హాస్టల్లో ఉండేది మాత్రం ఆరుగురే. మిగతా వారంతా సమీప గ్రామాల్లోని విద్యార్థులు ఇండ్లకు చేరుకొని ఇండ్ల దగ్గర్నే చదువుకొని ఉదయం టిఫిన్ చేసి. సాయంత్రం వేళలో హాస్టల్‌లో భోంచేసి ఇంటికి వెళ్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. వార్డెన్ కర్నూల్ లో నివాసం ఉంటూ తెలం గాణలో ఉద్యోగ బాధ్యతలు తీసుకొని హాస్టల్ పర్యవేక్షణ చేయడంలేదని విమర్శలు లేకపోలేదు. హాస్టల్‌ను పర్యవేక్షించాల్సిన అధికారులు హాస్టల్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి.

విషపురుగుల సంచారం..

ఎస్సీ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్ అద్దె భవనంలో కొనసాగుతుంది. గదులు ప్రహరీ గోడ సరిగా లేకపోవడంతో పైకి లేచి విష పురుగులు హాస్టల్ లోకి వచ్చే పరిస్థితి దాపురించింది.పలుమార్లు విషపురుగులు సంచరించడంతో విద్యార్థులు హాస్టల్‌లో ఉండక ఇండ్లకు పోతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థుల తల్లీదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందుల్లో విద్యార్థులు..

బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు సమస్యల మధ్యన కొట్టుమిట్టుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారని స్థానికులు పేర్కొంటున్నారు. హాస్టల్లోని గదులకు ఫ్యాన్లు, మంచాలు లేక నేలపై పడుకునేందుకు దుప్పట్లు లేక ఇలా అనేక సమస్యల మధ్యన విద్యార్థులు ఇబ్బం దులు ఎదుర్కొంటూ కాలం వెల్లదీస్తున్న పరస్థితి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి..

ఉండవల్లి సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ దుస్థితి పైన జోగులమ్మ గద్వాల జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరవ తీసుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. హాస్టల్ కి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం కృషియాలని, అలాగే హాస్టల్‌లో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి

జోగులాంబ గద్వాల : ఈ నెల 16వ తేదీన (శుక్రవారం) జరిగే దేశవ్యాప్త సమ్మె- గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. మంగళవారం వడ్డేపల్లి మండల కేంద్రంలో జరిగిన సీఐటీయూ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చారని ఈ సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలని కోరారు. బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు నష్టం చేస్తుందని, నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయిం చాలన్నారు. కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని, ధరలను తగ్గించాలని డి మాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలలో అమలు చేయాలని , 200 రోజులకు పనిదినాలను పెంచాలని , రూ. 600ల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ రక్షణ కోసం కార్మిక వర్గ హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో వడ్డేపల్లి మండలంలోని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మెకు సంబంధించిన ను విడుదల చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్



యూనియన్ నాయకులు శివన్న సంజీవరాజు నరసింహులు జీపు డ్రైవర్స్ యూనియన్ నాయకులు రమేష్ బాబువాసు నాగేషు ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు నరసింహులు దస్తగిరి పండ్ల బండ్ల కార్మిక సంఘం నాయకులు రామన్ గౌడు నరసింహులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండల కమిటీ ఎన్నిక..

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి ఆధ్వర్యంలో నూతనంగా సీఐటీయూ వడ్డేపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా సంజీవ రాజు, కో కన్వీనర్ గా ఆటో నరసింహులు , సభ్యులుగా హమాలీ భీమన్న, దస్తగిరి, రమేష్ బాబు, వాసు, రామన్ గౌడు, సలోమి , మమత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉండవల్లి : ఈనెల 16వ జరిగే దేశవ్యాప్త సమ్మెను మరియు గ్రామీణ బంధు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మానపాడు మండల కేంద్రంలో సీఐటీయూ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వంపై కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మికసంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. ఈ సందర్భంగా సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు.



మానవపాడు మండల కమిటీ ఎన్నిక..

మండల కేంద్రంలో జరిగిన సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయూ మండల కన్వీనర్ గా ఎండీమాలిక్ బాషా , కో కన్వీనర్ గా ఆదిలక్ష్మి , సభ్యులుగా నీలమ్మ ఈశ్వరమ్మ రఫీ , లాలు, కృష్ణ, రాజులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మాలిక్ భాష , అంగన్వాడీ యూనియన్ నాయకులు సుమిత్ర, కృష్ణవేణి , జయమ్మ , విమలమ్మ , శ్రీలత, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరన్న , అచ్చన్న , మహబూబ్ బాషా, నిర్మాణరంగ కార్మిక సంఘం నాయకులు రాజు, సివిల్ సప్లై ,హమాలీ సంఘం నాయకులు అలిపిర, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పరిశీలన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్.ఎల్. సీ) ప్రక్రియను జిల్లా కలెక్టర్ బీ.ఎం సంతోష్ పరిశీలించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జరుగుతున్నఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, (826) ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్, (769) కంట్రోల్ యూనిట్స్, (930) వివి ప్యాట్స్ మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని, ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తయినదని అన్నారు. ఎఫ్ ఎల్ సీ ముగిసిన వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎలక్ట్రానిక్ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ నిర్వహించడం జరిగిందని, పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ , నిబంధనలు తూ.చ తప్పకుండ పాటిస్తూ ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రతలు తీసుకున్నామన్నారు. కలెక్టర్‌తో పాటు తహసీల్దార్ లు వెంకటేశ్వర్లు , మంజుల , సీ సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్ , ఎన్నికల సిబంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం : ఎస్పీ

జోగులాంబ గద్వాల : క్రీడల్లో , నిజ జీవితం లోను యువత గెలుపు ఓటములను సహజం అని , క్రీడలతో ఆరోగ్యం, శరీర దృఢత్వం తో పాటు మానసికోల్లాసం కలుగుతుందని ఎస్పీ రితిరాజ్ యువతకు తెలియజేశారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పోలీస్ శాఖ అధ్వర్యంలో కమ్యూనిటి పోలీసింగ్ లో బాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ (వాలీబాల్ 12 టీమ్స్, క్రికెట్ 5 టీమ్స్) ను జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి తో కలిసి ప్రారంభించారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడ జ్యోతిని వెలిగించ గా క్రీడాకారులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. జాతీయ గేయం అనంతరం జిల్లా ఎస్పీ వాలీబాల్, క్రికెట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ , ప్రజల మధ్య స్నేహపూర్వంగా సంబంధాలను మెరుగుపరిచేందుకు, కమ్యూనిటీ కి రీచ్ అయ్యేందుకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా జిల్లా లో యువతను క్రీడల వైపు ప్రోత్సహి ంచేందుకు క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. వాలీబాల్ కు సంబంధించి ప్రతి మండలం నుంచి ఒక్కొక్క టీమ్, పోలీస్ నుంచి 10వ బెటాలియన్ తో సహా 5 టీమ్స్ , క్రికెట్ కు సంభందించి పోలీస్ నుంచి రెండు టీమ్స్, పబ్లిక్ నుంచి రెండు టీమ్స్, రెవెన్యూ శాఖ ఒక టీమ్ తలపడుతయని అన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా, ఆరోగ్యంగా దృడంగా ఉండడం తో పాటు మానసికోల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు. నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడలు ఎవరి జీవితంలో వారికి తీపి గుర్తుగా మిగిలిపో తాయని అన్నారు. క్రీడాకారులు ప్రతి ఒక్కరు గెలుపోటములు సహజమని, అదే స్పూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకోవాలని అన్నారు. ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. మొదటగా మల్దకల్, ఆలంపూర్ జట్ల మధ్య వాలీబాల్ పోటీలను ఎస్పీ టాస్ వేసి ప్రారంభించారు. క్రీడల ముగింపు రోజు పాఠశాల విద్యా ర్థులతో అవగాహనా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఎస్పీ వేంకటేశ్వర్లు, సాయుధ దళ డీ ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ . ఓ సతీష్ కుమార్ , జిల్లా లోని సీఐ లు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సై లు, ఆయా మండలాల క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంకితభావంతో పనిచేయాలి : ఎస్పీ

నర్వ : విధి నిర్వహణలో పోలీసులు అంకిత భావంతో పనిచేయాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం నర్వ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికోసారి శ్రమదానం నిర్వహించాలనన్నారు. అనంతరం పో లీస్ సిబ్బందితో మాట్లాడుతూ విధులు నిర్వర్తించే సమయంలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండా లని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించడంతో పాటు యూనిఫామ్ నిట్ టర్న్ అవుట్ కలిగి ఉండా లని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా ఆఫీసులో నన్ను సంప్రదించాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లోని రికార్డ్సని పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్ఐ, సీఐ లను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో రోజువారీగా నమోదవుతున్న ఫిర్యా దులు,కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్లో 5 ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు. పోలీ సులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దొంగతనాల నిర్మూలన కొరకు నిఘా ఏర్పాటు చేయాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహిం చాలన్నారు. రహదారి వెంట



డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలనీ సూచించారు. నేరాలను కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పరచాలన్నారు. సైబర్ నేరాలపై ,1930 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రతా, భరోసా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన సీఐ లు ఎన్ రాజేందర్,కే రాజేందర్ రెడ్డి, ఎస్సై లు కుర్మయ్య,రమేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

వనపర్తి : భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ అనుబంధం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల దేశవ్యాప్త సమ్మె- రైతు కూలీల గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని వనపర్తి పట్టణమంతా సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చౌక్ లో ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ రామ టాకీస్, మారెమ్మ కుంట, కర్మ గుడి, గాంధీనగర్, జమ్మి చెట్టు ,గాంధీ చౌక్, కామన్, పాత బస్టాండ్, న్యూ బస్టాండ్, రామాలయం వరకు ర్యాలీ తిరిగి బస్ డిపో రోడ్డు, రాజీవ్ చౌక్ చేరుకున్నది. అక్కడ ముగింపు సభ గంధం మదన్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, జిల్లా ఉపాధ్యక్షులు డి. కురుమయ్య పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్పొరేట్ సంస్థలకు కంపెనీ యజమానులకు వరాలిస్తుందని, పదేళ్ల కాలంలో 12 లక్షల కోట్లు కార్పొరేట్ టాక్స్ మాఫీ చేసిందని, 15 లక్షల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టారని కంపెనీ కంపెనీ యజమానులు నష్టాల్లో ఉన్నారని బ్యాంకులో అప్పు మాఫీ చేసిందని మొత్తం 27 లక్షల కోట్ల రూపాయలు పదేళ్ల కాలంలో ధనవంతులకు దోచిపెట్టిందని విమర్శించారు. పరోక్ష పన్నులు పెంచి జీఎస్టీ పేరుతో దోపిడీ చేసిందని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడానికి నరేంద్ర మోడీకి మనసు లేదని కింది తరగతి కార్మికులకు 178/- ఉంటే సరిపోతుంది అని నరేంద్ర మోడీ జీ ఓ తెచ్చారు. సామాన్య కార్మికులకు కనీస వేతనాలు 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశంలోని 99 కార్మిక సంఘాలు, కాంగ్రెస్ ఐ ఎన్ టి. యు సి, బి.ఆర్.ఎస్ అనుబంధ సంఘం బి, ఆర్.టి.యు, తెలుగుదేశం అనుబంధ సంఘం టీ. ఎన్ .టీ.యూ సీ. వామపక్ష కార్మిక సంఘాలు సీఐటీయూ ,ఎఐటీయూసీ, ఐఎఫ్టియూ తదితర సంఘాల ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ నుంచి భారీ ర్యాలీ - బహిరంగ సభ జరుగుతుందని ,ఈ కార్య క్రమం లో అన్ని రంగాల కార్మికులు, రైతులు, కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణకార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య, శ్రీనివాసులు, జి. బాలస్వామి, జి . రాబర్ట్ ,నందిమల్ల రాములు, డి. గట్టయ్య, గంధం గట్టయ్య, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనను విజయవంతం చేయండి



క్రిష్ణా : మండల పరిధిలోని కున్సీ గ్రామ శివారులో వెలసిన జైన్ మందిరం పార్శ్వనాథ్ భగవాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జైన్ మందిర్ గురువులు శ్రీ విజయరాజ్ తిలక్ సూరీశ్వర్ జి మహారాజ్ కోరారు. మంగళవారం ఆయన గ్రామంలో సందర్శించి మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 22 వరకు జైన్ మందిర్ లో జరిగే పార్శ్వ నాథ్ భగవాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సిద్ధప్ప మాస్టర్, శివరాజప్ప సౌకర్, నల్లే నరసప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేయాలి

- స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్

నవ తెలంగాణ - ధన్వాడ

10 వ తరగతి విద్యార్థులకు ఉదయం బ్రేక్ పాస్ట్ , సాయంత్రం స్నాక్స్ అందజేయాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 వ తరగతి విద్యార్థుల ఉదయం పూట తప్పని సరిగా బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేయాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. 10 వ తరగతి విద్యార్థులకు ఉదయం 8-30 నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పరిస్థితిలో విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి తొందరగా బయలుదేరడం వల్ల తినకుండానే బడికి వస్తున్నారన్నారు. ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం ఒంటి గంటలకు మధ్యాహ్న భోజన సమయం కాబట్టి అంత సమయం వరకు విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు ఎదురుకుంటున్నారని పేర్కొన్నారు. పలు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నదని, అదేవిధంగా ప్రత్యేక తరగతుల కారణంగా సాయంత్రం 5-30 వరకు విద్యార్థులు పాఠశాలలోనే ఉండాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఈ విషయం పై స్పదించి తప్పనిసరిగా 10 వ తరగతి విద్యార్థులకు ఉదయం ఆల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఘనంగా ఊర లక్ష్మమ్మ జాతర



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లో మంగళవారం ఊర లక్ష్మమ్మ జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు తమ మొక్కు బడులను చెల్లించుకున్నారు. ఈ జాతర ఉత్సవాలు చుట్టుపక్కల గ్రామాలలో నుంచి కాకుండా వేరే ప్రాంతాల్లో ఉన్న స్థానికులు గ్రామానికి వచ్చి జాతర వేడుకల్లో పాల్గొన్నారు. ఊర లక్ష్మమ్మ అమ్మవారిని కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి , కొక్కు లింగం , చంద పూర్ రవికుమార్ , ఓబులాపూర్ వెంకటేష్ గౌడ్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శిథిలావస్థలో వంటగది...!

నవ తెలంగాణ - క్రిష్ణా

మండలంలోని కున్సీ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంటగది శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో ఎవ్వరికి తెలియని పరిస్థితి. పాఠశాల శిథిలావస్థలో చేరుకోవడంతో మరమ్మతులు చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. గదికి ఉన్న మూడు పిల్లర్లలో ఒక పిల్లర్ పూర్తిగా పడిపోయిందని తాత్కాలింగ ఏర్పాటు చేసిన ఇటుక పిల్లర్ కూడా కుంగిపోవడంతో ఎప్పుడు పడిపోతుందోనని వంట నిర్వాహకులు భయాందోళనల మధ్య వంట చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. పాఠశాల విద్యార్థులు భోజనం చేయడానికి వచ్చినప్పుడు పిల్లల మీద పడుతుందేమోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రమాదం జరగకముందే వంటగది మరమ్మతుల పనులు చేసే విధంగా పాఠశాల నిర్వాహకులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే వంటగది మరమ్మతులను చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మరికల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కే.రాజేందర్ రెడ్డి



మరికల్ : మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా మంగళవారం కె.రాజేందర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు వికారాబాద్ జిల్లా తాండూరు సీఐగా విధులు నిర్వర్తించి బదిలీపై ఐజి ఆఫీస్ వెయిటింగ్ నుండి మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు నిర్వహించారు. ఇంతకుముందు మరికల్ సీఐగా ఉన్న ఎస్ రాజేందర్ ఐజీపి ఆఫీస్ కి బదిలీ అయ్యారు. మరికల్ సీఐ గా పదవి బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూల బోకే అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు లేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని సూచించారు. అనంతరం మారికల్ సీఐ కే. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు.

16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ వెంకట్రామరెడ్డి

నవ తెలంగాణ - ఊట్కూర్

కేంద్ర ప్రభుత్వ రైతు,కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న "గ్రామీణ భారత్ బంద్,కార్మిక సమ్మె"ను జయప్రదం చేయండి అని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.వెంకట్రామ్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని నిల్ గుర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి కేంద్రాన్ని పరిశీలించి పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు గా పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ఎన్డీయే ప్రభుత్వం రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరుగు గ్రామీణ భారత్ బంద్, కార్మిక సమ్మె లను జయప్రదం చేయాలన్నారు కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా తాను ఇచ్చిన వాగ్దానాలను పక్కకు పెట్టి కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తున్న అధికారంలోకి రాకముందు రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని విదేశీ బ్యాంకుల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని దేశానికి తిరిగి రప్పించి ప్రతి ఒక్కరికి 15 లక్షలు ఇస్తానని దేశం అభివృద్ధి కొరకు అనేక చర్యలు తీసుకుంటామని చెప్పి దేశంలో ఉన్నటువంటి 90 శాతం ప్రధానిగాన్ని పక్కనపెట్టి ఐదు శాతం గా కూడా లేని కార్పొరేట్ వర్గాలకు మేలు చేసే పద్ధతుల్ని అవలబిస్తుంది అన్నారు కార్పొరేట్ వర్గాల భాగములు గురించి ఆలోచించే పద్ధతుల్ని అనుసరిస్తుందని ఆరోపించారు ప్రజల ఆస్తులు అయిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాలకు నిరసనగా జరుగు ఈ గ్రామీణ బం ద్ ను కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజల సమస్యలు పక్కనపెట్టి దేవుని పేరుతో రాజకీయాలు చేసే నరేంద్ర మోడీ విధానాన్ని గట్టిగా ప్రతిఘటించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు శంకర్,ఉపాధి కూలీ సంఘం నాయకులు రవి, ఆంజనేయులు కూలీలు పాల్గొన్నారు.

కోస్గి : కార్మికులు, రైతుల ఆద్వర్యంలో జరుగుతున్న గ్రామీణ భారత్ బంద్ను దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం అన్నారు. మంగళవారము మున్సిపల్ కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న బోజన కార్మికులకు సమ్మెశనం పత్రాలను అందించి, గ్రామీణ భారత్ బంద్ దేశవ్యాప్త సమ్మె గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలన్నీ కార్పొరేట్లకు లాభాలను గడించి రైతుకు, కార్మికులకు కడగండ్లను మిగులుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు .రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకున్న మోడీ ప్రభుత్వం తెరచాటున అవే విధానాలను అవలంబించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు కనీశవేతనం 26వేలు నిర్ణయించి అమలు చేయలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శశిధర్ కు మున్సిపల్ కార్మికులు , తహశీల్దార్‌కు అంగన్వాడీలు, మండల విద్యాధికారి కార్యాలయం అధికారినికి మధ్యాహ్న బోజన కార్మికులు సమ్మె పత్రాలు అందజేసారు.ఈ కార్యక్రమ ములో అంగన్వాడీ కార్యకర్తలు,భారతి, సువర్ణ, ప్రసన్నరమాదేవి మున్సిపాలిటీ యూనియన్ నాయకులు, దశరథ్ అంజిలయ్య మధ్యాహ్నం బోజన కార్మికులు యూనియన్ మండల నాయకులు ఆశమ్మ,షబానా, సుశీల, నర్సమ్మ, సద్గుణ తదితరులున్నారు.

వనపర్తి : గోపాల్పేట మండల కేంద్రంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని పోస్టర్లు విడుదల చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి సిబిటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కార్మికులకు రైతులకు కూలీలకు ప్రజలకు వ్యతిరేకంగా నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతుందని గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ గారు కార్పొరేట్ సంస్థలకు దాదాపు 11 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ టాక్స్ మాఫీ చేశారని, 15 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు కార్పొరేటర్ కంపెనీ యజమానులు కట్టలేదని మాఫీ చేశారని ,పెట్రోల్ 60 రూపాయల నుండి 110 రూపాయలకు పెంచారని తగ్గించాలని కేంద్ర పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు తగ్గిస్తానన్న మోడీ ధర పెంచారన్నారు. విదేశీ నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరికి అకౌంట్లో 15 లక్షలు బ్యాంకు అకౌంట్లో వేస్తారని హామీ ఇచ్చి 15 రూపాయలు కూడా అకౌంట్ లో వేయలేదని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఒక్క కోటి ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. నేడు 12 కోట్ల మంది నిరుద్యోగులు రోడ్లమీద ఉన్నారని, నరేంద్ర మోడీ కార్పొరేట్లకు అనుకూలంగా, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని మతతత్వ విధానాలు దేశానికి ప్రమాదమని భారత రాజ్యాంగం లౌకిక రాజ్యం అని జనవరి 22న రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నరేంద్ర మోడీ రామాలయం ప్రారంభం, ప్రాణ ప్రతిష్ఠ చేయడం కనీస భక్తులకు అవకాశాలు లేకుండా చేయడము దాన్ని రాజకీయం చేశారని దీని విమర్శించారు. వీరికి పేద ప్రజల బతుకులు కాదు కావాల్సింది. కార్పొరేట్లో కార్పొరేట్ల ఆస్తులు పెరగాలి. మతోన్మాదాన్ని పెంచి మనుషులను చంపి ఓట్లు పెంచుకోవాలి .నేడు మళ్ళీ కృష్ణ జన్మభూమి అని పాట మళ్ల మొదటగా వచ్చింది .ఓట్లప్పుడు మాత్రం దేవుని భక్తులను ఆసరా చేసుకుని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడమే మోడీ పాలనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మద్దిలేటి, కెవిపిఎస్ జిల్లా నాయకులు వై .సుధాకర్, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు బాలాజీ, ప్రవీణ్, వీరబాబు, రామకృష్ణ, శివుడు, మన్యం, ఉదయ్, చందు, రమేషు, గోపాల్పేట, సాకల్ పల్లి, పుల్కేపాడు ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది.







ధన్వాడ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ - ధన్వాడ

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారు మంగళవారం ఉదయం ధన్వాడ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించడం జరిగింది. పోలీస్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికోసారి శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించాలని సూచి ంచారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ... విధులు నిర్వర్తించే సమయంలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, యూనిఫామ్ నిట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా ఆఫీసులో నన్ను సంప్రది ంచాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లోని రికార్డ్స్ ని పరిశీ లించారు. పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్ఐ, సిఐ లను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో రోజువారిగా నమోదవుతున్న ఫిర్యా దులు, కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్లో 5 ఇంక్షి మెంటేషన్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖ అత్యంత బాధ్యతాయుతమైన వ్యవస్థ అని, విధుల పట్ల అంకిత భావంతో ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయ బద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు నిఘా ఏర్పాటు చేయాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమా దాలను నివారించడానికి కృషి చేయాలన్నారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని అన్నారు. సైబర్ నేరాలపై, 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచి ంచారు. ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులకు భద్రతా, భరోసా కల్పించాలని సూచిం చారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మా ణాని పరిశీలించిన ఎస్పీ ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని, భవనానికి సంబంధించిన ప్లాన్ ను పరిశీలించి ఎస్ఐ ఆఫీస్ ను, సిబంది రెస్ట్ రూమ్ గదులను, ఫిర్యాదుదారులు వచ్చే వారికి సెపరేట్ హాల్, ఫర్నిచర్ తగిన ఏర్పట్లు చేయాలని , త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన సీఐ లు ఎస్ రాజేందర్, కే. రాజేందర్ రెడ్డి, ఎస్ఐలు కుర్మయ్య, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

- ఎంటీవో ఆర్ఎస్ఐ శివశంకర్

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్లో ఎంటిఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లా డుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, వాహనానికి జీపీఎస్ కనెక్ట్ చేయడం జరిగిందని వాహనాన్ని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని, సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపరాదని ప్రతిరోజు ఉదయం కంప్యూటర్ ఆధారంగా వాహనాల పెట్రోలింగ్ రూట్ ను చెక్ చేయడం జరుగుతుందని లేని యెడల వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యెక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ సహజమే : డిపో మేనేజర్

తిమ్మాజీపేట : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని మద్యం గోదాం డిపో మేనేజర్ సయ్యద్ అబ్దుల్ వాసే అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మద్యం డిపోలో అన్ స్కిల్ వర్కర్ గా పని చేసిన శాంతయ్య పదవీ విరమణ వీడ్కోలు సందర్భంగా డిపోలో ఆయనను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది వృత్తి ధర్మానికేనని, వయస్సుకు, మనస్సుకు కాదని ఉద్యోగా అనంతరం కూడా ఉల్లాసంగా ఆయురారోగ్యాలతో గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హనుమంతు, మధు , విజయలక్ష్మి , భీమమ్మ , ప్రశాంతి , ఇలియాస్ , వేణు, వెంకటస్వామి, శివరాములు , వెంకటయ్య , లక్ష్మయ్య, హమాలీలు , నాగయ్య , మధు ,కిరణ్ , వెంకటయ్య , గురువయ్య , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు ఏ విటమిన్ ద్రావణం



పెద్దకొత్తపల్లి : అంధత్వ నివారణ కోసం మంగళవారం మండలంలోని పెద్ద కార్వాముల గ్రామంలో హెల్త్ ఆఫీసర్ జి. వి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నపిల్లలకు అంధత్వ ఏ విటమిన్ ద్రావణాన్ని తాపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బాలాజీ సింగ్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షునిగా బొగ్గులపల్లి రఘుపతి రెడ్డి



పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ పట్టణంలో మంగళవారం తెలంగాణ రికగ్నైజ్ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ స్కూల్ కరస్పాండెంట్ బొగ్గులపల్లి రఘుపతి రెడ్డిని తాలూకా రికాగ్నైజేడు, ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలూకాలోని ప్రైవేట్ స్కూళ్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రవేట్ స్కూల్లో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో వెన్నంటి ఉంటానని, అలాగే పాఠశాలల్లో గేమ్స్ , సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంలోను, సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కారంచేడు రామానుజన్, గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ ఇంద్రకంటి శేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.